keratam.in www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం
బుధవారం 12, ఏప్రిల్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# సీనియర్ పువ్వాడకు మంత్రి కేటీఆర్ పరామర్శ

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్



గత రెండు వారాలుగా అస్వస్థతకు గురై హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీపీఐ జాతీయ నాయకులు, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తండ్రి పువ్వాడ నాగేశ్వరరావుని ఐటి, పురపాలక శాఖ మంత్రి కేటిఅర్ మంగళవారం పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మంత్రి కెటిఆర్ ని చూసి సీనియర్ పువ్వాడ భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం పువ్వాడ నాగేశ్వరరావు అరోగ్య పరిస్థితిపై మిగతా 2లో..



# రావణాసురుడు అని తెలిసి ఎందుకు ఉన్నారో?

- వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయ సమాధి ఖాయం
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్
- ఆర్థిక ఉన్మాది పొంగులేటి
- నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బజాజ్ చేతక్ మీద తిరిగేటోడివి
- సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య
- విలేకరుల సమావేశంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై ఫైర్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రావణాసురుడు అని తెలుసు పార్టీలో ఎందుకు వచ్చారో..? ముఖ్యమంత్రి కేసీఆర్ తో కూర్చొని భోజనం చేసినప్పుడు రావణాసురుడు కనిపించలేదా..? ముఖ్యమంత్రితో కలిసి హెలికాప్టర్లో తిరిగినప్పుడు రావణాసురుడు అని తెలవలేదా...? అని పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై ఎమ్మెల్సీ, జిల్లా అధ్యక్షుడు తాత మధుసూదన్ రావు దుయ్యబట్టారు. పొంగులేటి శ్రీనివాస రెడ్డి బీఆర్ఎస్ పార్టీ ఇచ్చి కౌంటర్‌కు మంగళవారం సాయంత్రం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు... 2018 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో ఎంత మంది మీ అనుచరులను గెలిపించుకున్నారో చెప్పాలని సవాల్ విసిరారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులను అసెంబ్లీ గేటును కూడా తాకనివ్వని చెప్పటం రాజకీయ అహంకారానికి నిదర్శనం అన్నారు. ఖమ్మం ఎంపీగా ఉన్నప్పుడు జిల్లా సమస్యలపై పార్లమెంట్‌లో ఏమి చర్చించారో చెప్పాలని సూచించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు చాలా విజ్ఞావంతులు, ఆదర్శవంతులని వారు మీరు చేసే కుట్రలను అని గమనిస్తున్నారని తెలిపారు. 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రజలను ఓడించిన ఘనత మీది కాదా అని ప్రశ్నించారు. వైరా నియోజకవర్గంలో మదన్ లాల్, పాలేరులో తుమ్మల నాగేశ్వరరావును మిగతా 2లో..

## యాసంగి ధాన్యం కొనుగోళ్లకు సిద్ధంగా ఉండాలి

### కలెక్టర్ వీపీ.గౌతమ్



(ఖమ్మం, ఏప్రిల్ 11-కెరటం న్యూస్) : 2022-23 యాసంగి (రబీ) ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ముందస్తు ఏర్పాట్లతో సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. మంగళవారం ఐ.డి.ఓసి సమావేశ మందిరంలో రబీ ధాన్యం సేకరణ సన్నద్ధతపై జిల్లా కలెక్టర్ పౌర సరఫరాలు, మార్కెటింగ్, గ్రామీణాభివృద్ధి, సహకార, రవాణా శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దిగుబడి అంచనాల మేరకు కొనుగోలుకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. వేసవి దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలని, షామియానాలు, త్రాగునీరు గన్నీబ్యాగులు, టార్పాలిన్‌లు, తూకపు మిషన్లు, డేటా ఎంట్రీ ట్యాబ్‌లు, తేమ పరీక్ష, తూకం యంత్రాలు సిద్ధంగా ఉంచాలన్నారు. ట్రాన్స్‌పోర్టుకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు ప్రణాళిక సిద్దం చేసుకోవాలన్నారు. జిల్లాలో రబీ ధాన్యం సేకరణకు గాను 230 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, పి.ఏ.సి.ఎస్ ద్వారా 150, ఐ.కె.పి 48, డి.సి.ఎం.ఎస్ 28, మార్కెటింగ్ శాఖ ద్వారా 4 కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ జరుగుతుందన్నారు. 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రానున్నట్లు ఆయన అన్నారు. 58 లక్షల 39 వేల 37 అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మిగతా 2లో..

## సీతమ్మ సాగర్ ప్రాజెక్టు పనులతో మిర్చి పంటలు ధ్వంసం

### కాపాడాలని కలెక్టర్, ఐటీడీఏ పీఓలకు గొల్లగూడెం రైతుల విజ్ఞప్తి

కెరటం న్యూస్ ఏప్రిల్ 11 దుమ్ముగూడెం :

చర్ల సుబ్బంపేట పంచాయతీ గొల్లగూడెం సిత్తమ్మ సాగర్ ప్రాజెక్టు కరకట్ట నిర్మాణం కోసం మిర్చి పంటల మధ్య రోడ్డు ద్వారా భారీ వాహానాలతో కంకర్ మట్టి తౌలకాల జరుపుతుండడంతో దుమ్ము ధూళి పంటలపై పడి మిర్చీ పంట రైతులకు తీవ్ర పంట నష్టం వాటిలోని వెంటనే ఈ మార్గం ద్వారా సీతమ్మ సాగర్ ప్రాజెక్టు కరకట్ట నిర్మాణం కోసం తిరిగే వాహనాలను నిలిపివేసి పంటలను కాపాడాలని బాధిత గొల్లగూడెం రైతులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌కి భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారికి భద్రా మిగతా 2లో..



## కార్పొరేట్ బానిసత్వమే బీజేపీ లక్ష్యం

- ఆధిపత్య భావజాలం ముందుకొస్తోంది
- మతమౌఢ్య భావజాలాన్ని తిరస్కరించిన పూలే
- కుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు
- జ్యోతిరావు 197వ జయంతి సభలో సీపీఐ(ఎం), సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని, బాగం

ఖమ్మం, ఏప్రిల్ 11, కెరటం న్యూస్




కార్పొరేట్ బానిసత్వమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ పాలన సాగుతుందని సీపీఐ(ఎం), సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, బాగం హేమంతరావు ఆరోపించారు. ఆధిపత్య భావజాలం ముందుకు వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. మను ధర్మానికి, బ్రాహ్మణ ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని మిగతా 2లో..

# రావణాసురుడు అని తెలిసి ఎందుకు ఉన్నారో?

(మొదటిపేజీ తరువాయి..)

ఓడించేందుకు ఎన్ని ప్రయత్నాలు చేశారో ప్రజలకు తెలుసు అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని నమ్ముకొని పార్టీని వీడితే కుక్క తోక పట్టుకొని గోదావరి ఈదుతా అన్నట్లు ఉంటుందని విమర్శించారు. ఇప్పటికైనా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గూటికి వెళ్లిన నాయకులు తిరిగి బీఆర్ఎస్ పార్టీలోకి రావాలని ఆహ్వానించారు.

**ఆర్థిక ఉన్మాది పొంగులేటి: సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆర్థిక ఉన్మాదుడు ఎవరంటే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. తన డబ్బు అహంకారంతో ఏదైనా చేయొచ్చని అనుకోవడం అవివేకం అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బజాజ్ చేతక్ పై తిరిగేవాడని ఇప్పుడు జాతీయ పార్టీలను విమర్శించే స్థాయికి వచ్చాడా విమర్శించారు. రాజకీయాల్లో కష్టపడి కార్యకర్తల సహకారంతో ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో టిడిపి పార్టీకి సరైన ఆదరణ లేకపోవడంతో ప్రజల సూచనల ప్రకారం బీఆర్ఎస్ పార్టీ లోకి రావడం జరిగిందని, పార్టీ మారినా కూడా పార్టీ నాయకులను విమర్శించలేదన్నారు. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలో అభ్యర్థులను నిలబెట్టారు కానీ, జనరల్ స్థానాలు ఎందుకు నిలబెట్టలేదని ప్రశ్నించారు. ఇలాంటి నాయకుడిని జాతీయ పార్టీలు ఎలా తీసుకుంటున్నారని తనకి అర్థం కావట్లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తాకిడికి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజకీయ జీవితం కు శుభం కార్డు అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ కమల్ రాజ్, నగర పాలక సంస్థ చైర్మన్ నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషయ్య, సుడా చైర్మన్ విజయకుమార్, కార్పొరేటర్ మురళి, సుబ్బారావు పాల్గొన్నారు.

# కార్పొరేట్ బానిసత్వమే బీజేపీ లక్ష్యం..

(మొదటిపేజీ తరువాయి..)

తెలిపారు. పూలే జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక మంచికంటి మీటింగ్ హాల్లో సిపిఐ, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ప్రసంగించారు. సామాజిక సంస్కరణల నాందికర్త, మానవతావాది జ్యోతిరావు పూలే సిద్ధాంతం స్ఫూర్తిదాయకం అన్నారు. భారతదేశానికి ఉన్న ఆణిముత్యాల్లో జ్యోతిరావు పూలే ఒకరని పేర్కొన్నారు. దేశంలో కుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఆయన పోరాటం చేశారన్నారు. మను ధర్మానికి, బ్రాహ్మణ ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఆయన పోరాడారని తెలిపారు. మనువాద గులాంగిరీని రద్దు చేయడానికి ఆధునిక భారతదేశ చరిత్రలో పోరాడిన తొట్ట తొలి వ్యక్తి పూలే అని చెప్పారు. కులాధిపత్యాన్ని నిర్మూలించడానికి పోరాటం కొనసాగించాలని ప్రతినబూనాడన్నారు. శూద్రులు, అతిశూద్రుల పై అగ్రవర్ణాల వారు కొనసాగిస్తున్న దురాగతాలను నిరోధించడానికి పూలే 1873 సెప్టెంబరు 24న 'సత్యశోధక్ సమాజ్'ను స్థాపించాడని చెప్పారు. మెజారిటీగా ఉన్న నిమ్నవర్గాల ప్రజలను కులదోపిడీ నుంచి విముక్తి చేయడంతోపాటు రైతులు, కూలీలను తమ హక్కుల కోసం సంఘటితపరిచేందుకు ఈ సంస్థ ద్వారా పూలే విశేషంగా కృషి చేశాడని తెలిపారు. ప్రపంచ దేశాల్లో ఎక్కడా లేని కృత్రిమ కుల వ్యవస్థను సృష్టించి, దేశంలోని మెజారిటీ వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా అణచివేసిన స్వార్థపర వర్గాల దోపిడీని జీవితాంతం వ్యతిరేకించి పోరాడిన మహానుభావుడు పూలే అన్నారు. ఆయన నడిపిన పోరాటాల స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ దేశపు వెనుకబాటుతనానికి ప్రధాన కారణమైన కులవ్యవస్థ నికృష్ట స్వభావం గురించి చాటిచెప్పాడని తెలిపారు. మహిళా జనోద్ధరణ కోసం పాటుపడిన మహనీయుడు పూలే అని తెలిపారు. మహిళా చైతన్యం కోసం ఆయన భార్య సావిత్రిబాయి పూలే చేత దేశంలోనే మొదటి మహిళా పాఠశాలను నెలకొల్పాడని చెప్పారు. ఏ మూఢనమ్మకాలు, ఏ మతమౌఢ్యం పైనైతే జ్యోతిరావు పూలే పోరాడారో, తిరిగి వాటిని ఆచరణలోకి తెచ్చేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూనుకుంటోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకే దేశం, ఒకే మతం పేరుతో శ్రీరామనవమి, హనుమాన్ జయంతి సందర్భంగా బిజెపి, దాని అనుబంధ సంస్థలు ర్యాలీలు నిర్వహిస్తూ చర్చిలు, మసీదులపై దాడులకు పాల్పడుతున్నాయని వాపోయారు. బ్రాహ్మణ ఆధిపత్య బావజాలంపై పూలే వంటి వారు పోరాడితే, నేడు మరో రూపంలో ఆధిపత్య ధోరణి ముందుకు వస్తోందని హెచ్చరించారు. సామాజిక కోణంలోనే కాకుండా ఆర్థిక, మతపరమైన దాడులు కూడా కొనసాగుతున్నాయని తెలిపారు. వీటన్నింటి నుంచి ప్రజలను రక్షించాల్సిన బాధ్యత ప్రజాస్వామ్యవాదులపై ఉందన్నారు. సీపీఐ జిల్లా నాయకులు శింగు నరసింహారావు, సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఐ(ఎం), సీపీఐ జిల్లా కార్యదర్శులు నున్నా నాగేశ్వరరావు, పోటు ప్రసాద్ మాట్లాడారు. సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, వై.విక్రమ్, సీపీఐ జిల్లా నాయకురాలు సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సీతమ్మ సాగర్ ప్రాజెక్టు పనులతో మిర్చి పంటలు ధ్వంసం

(మొదటిపేజీ తరువాయి..)

చలం రెవెన్యూ డివిజనల్ అధికార్లను కలిసి మంగళవారం ఫిర్యాదు చేశారు రైతులు మిర్చి పంటలు వేసుకున్న పొలాల మధ్య రోడ్లు నిర్మించి ఆ రోడ్ల ద్వారా భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తున్నారంతో ప్రస్తుతం పంట చేతికి వచ్చే దశలో పంటలపై దుమ్ము ధూళి చరిపూర్తిగా నష్టం జరిగిందని రైతులు ఫిర్యాదులు పేర్కొన్నారు 2023 ప్రభుత్వ మార్కెట్ రేటు ప్రకారం మిర్చి పంటకు నష్టపరిహారం కల్పించాలని చర్ల మండలం సుబ్బంపేట పంచాయతీ గొల్లగూడెం గ్రామ రైతులు పంట నష్టం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు సీతమ్మ ప్రాజెక్టు కరకట్ట నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలని దరఖాస్తులో పేర్కొన్నారు. ఈ విషయం పై స్థానిక రైతులు చర్ల తహసిల్దార్‌ని పంటలు నష్ట పోతున్న ప్రాంతానికి పిలిపించి న్యాయం చేయమని అడుగుతే సీతమ్మ సాగర్ ప్రాజెక్టు కాంట్రాక్టర్లకు మద్దతు పలుకుతూ పోలీసు యంత్రాంగం పక్కన పెట్టుకొని ఆదివాసీ రైతులను బెదిరిస్తూ ఏకపక్షంగా మాట్లాడిన ఆయన వైఖరి పై అధికారులకు ఫిర్యాదు చేశారు చర్ల మండలం సుబ్బంపేట పంచాయితీ గొల్లగూడెం గ్రామ రైతులు అనుమతులు లేకుండా గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండా, పిసా గ్రామ సభ తీర్మానం లేకుండా,5 షెడ్యూల్ ఏజెన్సీ చట్టాలను గౌరవించ కుండా, పట్టా భూములలో సీతమ్మ సాగర్ ప్రాజెక్టు కరకట్ట నిర్మాణ పనులకు చేపట్టి మిర్చి పంటలను ధ్వంసం చేస్తున్న సంబంధిత కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఇప్పటికైనా ఉన్నత అధికారులు దృష్టి సారించి రైతులకు న్యాయం చేయాలని. లేనియెడల రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం దృష్టికి తీసుకొని వెళ్తాము అని బాధిత రైతులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆదివాసీ సేన జిల్లా అధ్యక్షులు యలకం రామకృష్ణ, కాకా సూరి బాబు,కారం శ్రీను, యలకం వెంకటేశ్వర్లు, చందరావు, శ్రీను, రవి, సురేష్, కామరాజు, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి ధాన్యం కొనుగోళ్లకు సిద్ధంగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి..)

ఎన్.మధుసూదన్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, సివిల్ సప్లైస్ మేనేజర్ సోములు, జిల్లా సహకార శాఖ అధికారి విజయకుమారి, జిల్లా రవాణాధికారి కిషన్ రావు, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మా రాజేశ్వరరావు పాల్గొన్నారు.

# సీనియర్ పువ్వాడకు మంత్రి కేటీఆర్ పరామర్శ

(మొదటిపేజీ తరువాయి..)

వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి అందిస్తున్న చికిత్స వివరాలను మంత్రి కేటీఆర్ కి వైద్యులు క్షుణ్ణంగా వివరించారు. మంత్రి కేటీఆర్ గారి వెంట గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ గారు ఉన్నారు.

## టీఎస్ పీఎస్సీ పేపర్ లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో

# న్యాయ విచారణ జరిపించాలి

- దీక్ష ప్రారంభించిన జాన్ వెస్లీ (కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు)
- ముగించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏ.నర్సిరెడ్డి

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో స్థానిక బాగ్ లింగంపల్లి, సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద టీఎస్ పీఎస్సీ పేపర్ లీకేజీ అంశంపై విద్యార్థి,నిరుద్యోగ మహా దీక్ష నిర్వహించారు. ఈ దీక్షకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ అధ్యక్షత వహించారు. విద్యార్థి, నిరుద్యోగ మహా దీక్షను కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు, డివైఎఫ్ఐ రాష్ట్ర మాజీ అధ్యక్షులు జాన్ వెస్లీ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత జీవితాల పట్ల నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. టీఎస్ పీఎస్సీ ఏఈ,గ్రూప్-1 పేపర్లు లీకై రాష్ట్రంలో విద్యార్థి,నిరోద్యోగ యువత తీవ్ర మానసిక ఒత్తిడికి లోనౌతుంటే వారికి భరోసా కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కనీసం స్పందించరా అని ప్రశ్నించారు. టీఎస్ పీఎస్సీలో 30 లక్షల మంది వన్ టైం రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వీరందరిలో ఈ లీకేజీతో చదివితే ఉద్యోగం వస్తుందో, రాదోనన్న అభద్రతాభావం ఏర్పడిందన్నారు. ఉద్యోగ నియామకాలు చేపట్టే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లోనే 450 పై చిలుకు ఉద్యోగాలు అవసరం ఉంటే కేవలం 80 ఉద్యోగాలతో కాలం వెళ్ళదీస్తున్నారని అన్నారు. ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శులు టి.నాగరాజు, అనగంటి వెంకటేష్ మాట్లాడుతూ ఈ ఘటనపై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతాయని ముఖ్యమంత్రి స్పందించే వరకూ తమ పోరాటం ఆపబోమన్నారు. లీకేజీపై హైకోర్ట్ సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లీకేజీ వలన నష్టపోయిన ప్రతీ నిరుద్యోగ యువతకు ప్రతీ నెలకు 20000 ఇవ్వాలనీ, రాష్ట్రంలో ప్రతీయేటా ఉద్యోగాల క్యాలెండర్ ప్రకటించి నియామకాలు పకడ్బందీగా చేపట్టాలన్నారు. వరుస పోటీ పరీక్షల మరియు పదవ తరగతి పేపర్ లీకేజీలలో రాజకీయ కుట్ర కోణంలోనూ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## పూలేకు ఘన నివాళులర్పించిన ఎంపీలు

# వద్దిరాజు, నామా, పార్థసారథి

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

సామాజిక విప్లవకారులు మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,బండి పార్థసారథి రెడ్డి,లోకసభలో బీఆర్ఎస్ పక్ష నాయకులు నామా నాగేశ్వరరావు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఖమ్మం నగరం లోని శ్రీశ్రీ చౌరస్తాలో ఉన్న పూలే విగ్రహాన్ని మంగళవారం ఉదయం ఎం పీలు వద్దిరాజు,బండి,నామాలు సందర్శించారు. ఆ మహనీయుని జయంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి,పేద,బడుగు, బలహీన వర్గాలు,మహిళల సముద్ధరణకు ఆయన చేసిన అమూల్యమైన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర, నాగేశ్వరరావు, పార్థసారథి రెడ్డిల వెంట జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు,మేయర్ నీరజ,డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దోరేపల్లి శ్వేత, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆర్జేసీ కృష్ణ తదితరులు ఉన్నారు.



# ఒక సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానం

**దొంగలను దడ పుట్టించడంలో సీసీ కెమెరాలు కీలకం...**

**కారేపల్లి ఎస్సై, సీఐ...**

**కారేపల్లి, ఏప్రిల్ 11 (కెరటం న్యూస్):**



సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాలను అదుపు చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని కారేపల్లి సిఐ నూనె వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం రాత్రి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ లో సీసీ కెమెరాలు ఏర్పాటుపై కారేపల్లి ఎస్సై పి రామారావు ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా సిఐ నూనె వెంకటేశ్వర్లు పాల్గొని ఎస్సై పుప్పాల రామారావుతో కలిసి మాట్లాడుతూ.. ఒక్క సీసీ కెమెరా ఏర్పాటు వల్ల 100మంది పోలీసుల కంటే ఎక్కువగా పని చేస్తుందని అందుకే ప్రతి కూడలిలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పాల్గొని మాట్లాడుతూ.. నేర నియంత్రణ లో కీలక పాత్ర పోషించే సీసీ కెమెరాల బాధ్యతలను వ్యాపారులే తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సిద్ధంశెట్టి చిన్న నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు సురభి నరసింహారావు,అనుమల నర్సయ్య,మల్లంపాటి శ్రీనివాసరావు,భట్టు చిన్న శంకర్,చింత రాజేం దర్, సిద్ధంశెట్టి పెద్ద నాగయ్య,గుగులోతు బిక్షం, ఉప్పు నాగరాజు, షేక మౌలాలి,షేక్ షరీఫ్, గుజర్లపూడి రాకేష్,హట్కర్ నెహ్రూ,ఎం కృష్ణ, సిద్ధంశెట్టి పద్మారావు,జింజిరాల కృష్ణ, షేక్ హాజీ, మాల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా పూలేకు సుడా ఛైర్మన్ నివాళులు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే 197 వ జయంతి సందర్భంగా మంగళవారం ఖమ్మం నగరంలోని శ్రీ శ్రీ సర్కిల్ నందు శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన ఎంపీ నామ నాగేశ్వరరావు, రాజ్యసభ ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, పార్థసారథి, నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్ గౌతమ్, పోలీస్ కమిషనర్ సి.పి విష్ణు వారియర్, జాయింట్ కలెక్టర్ మధుసూదన్, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ దొరపల్లి శ్వేతా గారు,బిసి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుక

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షేక్.అఫ్జల్ హసన్ ఆధ్వర్యంలో జ్యోతిభాపూలే 197 వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకలో భాగంగా ఖమ్మం నగరంలోని శ్రీశ్రీ సర్కిల్ లో ఉన్న పూలే విగ్రహానికి అఫ్జల్ హసన్,ఉద్యోగులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**కలెక్టర్ వి.పి.గౌతమ్ పుట్టినరోజు వేడుకలు**

ప్రజల అభివృద్ధి కొరకు నిరంతరం శ్రమిస్తూ,ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజల వద్దకు చేరుస్తూ ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి తనదైన శైలిలో అభివృద్ధి మార్కు వేసిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ పుట్టినరోజు ను టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షేక్.అఫ్జల్ హసన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ఖమ్మం ఐడిఓసిలో కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో వేద పండితుల ఆశీర్వచనాల మధ్య జిల్లా కలెక్టర్ గౌతమ్ చే కేక్ కట్ చేయించి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఉద్యోగులు కలెక్టర్ గౌతమ్ కు శాలువా కప్పిసత్కరించారు.పుష్పగుచ్ఛం అందజేసి జిల్లా శ్రీ కలెక్టర్ గౌతమ్ గారికి ఉద్యోగులు అందరు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి ఆర్.వి.ఎస్.సాగర్,స్టేట్ అర్గనైజింగ్ సెక్రెటరీ నందగిరి శ్రీను, ఉపాధ్యక్షులు దాసరి రవి .జిల్లా స్పోర్ట్స్ సెక్రెటరీ బుద్ధా రామకృష్ణ,టౌన్ ప్రెసిడెంట్ నాగుల్ మీరా, వై.శ్రీనివాసరావు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శాబాను జ్యోతి, వైరా , రఘునాథపాలెం యూనిట్ అధ్యక్షురాలు స్వప్న,శిరణ్మయి, మల్లీశ్వరి, నాగమణి, రూరల్ యూనిట్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి,పురుషోత్తం రెడ్డి,ధారవత్ భాస్కర్ పాల్గొన్నారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుక



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,మహిళా విద్యాభివృద్ధి ప్రదాత మహాత్మా జ్యోతిరావు పూలే 197 వ జయంతి వేడుకలో భాగంగా ఖమ్మం నగరంలోని ఆర్అండ్ బి అతిథి గృహం వద్ద ఉన్న పూలే ప్రాంగణంలో మాల మహానాడు ఆధ్వర్యంలో మంగళవారం పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సామాజిక నేత గుంతేటి వీరభద్రం, మాల మహానాడు నాయకులు చింతమల్ల వెంకటేశ్వర్లు, గాధరి బాబు, నుకమళ్ళ శ్రీను,కర్లపూడి కొండలు, మెట్టు వెంకటేశ్వర్లు, అసంఘటిత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీను పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థానాలు అధిరోహించాలి

**ఖమ్మం, ఏప్రిల్ 11, కెరటం న్యూస్**



క్రమశిక్షణ తో అధిరోహించాలని పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ పరిశ పుల్లయ్య విద్యార్థులను కోరారు. స్వాతంత్ర్య సమరయోధురాలు కస్తూర్బాగాంధి జయంతి, ప్రముఖ సామాజిక యోధుడు జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకుని ఖమ్మం రూరల్ కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయానికి పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ ఐదు ఐరన్ ర్యాకులు అందజేసింది. ఈసందర్భంగా విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ ఆసియాబేగం అధ్యక్షత న జరిగిన కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ పరిశ పుల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు సమయపాలన పాటిస్తూ, పెద్దలను గౌరవిస్తూ జాతి గర్వించదగ్గ వారిగా ఎదగాలని కోరారు. విద్యార్థుల కోసం, విద్యారంగానికి ,కేజీబివి పాఠశాలలకు పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ సేవలకు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఎస్ కె ఆసియాబేగం ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి.మణి ,జరీనాబేగం ,కె.స్వాతి ,ఎన్.భానుమతి, యం.సరిత ,జి.మాలతి ,కె.తార తో పాటు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# భారత ప్రథమ సామాజిక తత్వవేత్త పూలే

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**

**జిల్లా కాంగ్రెస్ ఆధ్యర్యంలో ఘనంగా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



భారత ప్రథమ సామాజికతత్వ వేత్త జ్యోతిరావు పూలే అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ కొనియాడారు. మహాత్మ జ్యోతి రావు పూలే 197వ జయంతిని మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఘనంగా నిర్వహించారు. పూలే చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ...సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడెట్కున జ్యోతీరావ్ గోవిందరావ్ పులే మహారాష్ట్ర లోని సతారా జిల్లాలోని మాలి కులానికి చెందిన కుటుంబంలో 1827 ఏప్రిల్ 11న జన్మించాడని అన్నారు. ఆయన తండ్రి గోవిందరావు మొదట్లో కూరగాయలు అమ్మేవాడని, కాలక్రమేణా పీష్వా పరిపాల నాకాలంలో పూల వ్యాపారం చేయడంవల్ల వారి ఇంటి పేరు పూలే గా మార్పు చెందిందని తెలిపారు. అనంతరం ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ దగ్గర ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే గారి విగ్రహానికి పూల మాలలు వేసి ఘననివాళులు అర్పించినారు ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు,జిల్లా ఓ బి సి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్,జిల్లా మీనారిటి అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,జిల్లా %రాజ% సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, పల్లెబోయిన భారతిచంద్రం, లకావత్ సైదులు నాయక్, నగర ఓ బి సి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నగర సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్ జహీర్, ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవి,గడ్డికొప్పుల ఆనందారావు, ఇబ్రహీం, కొట్టెముక్కల నాగేశ్వరావు, గాదర్ బాబు, నల్లమోతు రవి,కందుకూరి వెంకటనారాయణ, చింతల ఉపేందర్, అమరనేని బాబురావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## బోనాల ఊరేగింపులో శివసత్తుల సందడి

**గురవమ్మ తల్లి భోనాల సమర్పన**



**కారేపల్లి, ఏప్రిల్ 11 (కెరటం న్యూస్):**

కారేపల్లి మండలం పేరుపల్లిలో ఆరు రోజులుగా జరుగుతున్న గురవమ్మతల్లి జాతర మంగళవారంతో ముగిసింది. చివరి రోజు మంగళవారం అమ్మవారికి గ్రామస్తులు బోనాలను సమర్పించారు. బోనాలతో ఊరేగింపుగా తరలి వచ్చి గ్రామస్తులు అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఊరేగింపు సందర్బంగా శివసత్తులు సందడి చేశారు. వారి నృత్యాలు, విన్యాసాలు అకట్టుకున్నాయి. జాతర విజయవంతానికి కృషి చేసిన గ్రామస్తులు, పోలీస్, ఇతర శాఖల అధికారులు, రాజకీయ నాయకులకు ఆలయ చైర్మన్ పుట్టా నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు..



# విజ్ఞాన శిఖరం విజయ కాలేజ్

**జేఎన్టీయూలో అత్యుత్తమ ర్యాంకుల పంట..**

**వేలాది మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు చక్కని చిరునామ**

**తాజాగా ఒకే సారి మూడు వేల మందికి ప్లేస్ మెంట్స్ కల్పించిన దిగ్గజ విద్యాసంస్థ**

**పారుపల్లి ఉషాకిరణ్ కుమార్ సారధ్యంలో తిరుగులేని ప్రస్థానం..**

**విద్యార్థుల ఆశలసౌధం ఆ కళాశాల..**

**తెలంగాణకే గర్వకారణమని కితాబిచ్చిన మంత్రి పువ్వాడ, ఎంపీలు వద్దిరాజు, నామ**





వనం నాగయ్య, కెరటం న్యూస్

'విజ్ఞానం తోనే వికసించు జగత్తు.. నాణ్యమైన చదువే దానికి తొలి మెట్టు.. పసిడి పూల కాంతులు, సెలయేటి అలల మెరుపులు.. ప్రకృతిలోని అణువుణువూ కండ్ల ముందు సాక్షాత్కరించే కాలేజీ.. అమ్మ ఒడిలాంటి స్వచ్ఛమైన ప్రేమను పంచే విజ్ఞాన శిఖరం.. సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం ఇక్కడే.. భావిభారత ఉత్తమ పౌరులను తయారు చేసే కర్మాగారం.. దేశ విదేశాల్లో వెలుగొందుతున్న ఆ కాలేజీ మేథో సంపత్తి.. వ్యాపారం వలలో చదువు చేపలా విలవిల్లాడ కూడదని భావించే విద్యాసంస్థ.. కాసులకు విజ్ఞానం బలి కాకూడని తలంచే పవిత్రమైన మనసున్న మేనేజ్‌మెంట్.. విద్యార్థుల్లోని ప్రతిభకు సానబెట్టి.. ప్రపంచ అవనికపై విజ్ఞాన కాంతులు విరజిమ్ముతున్న కాంతి పుంజం ఆ కాలేజీ.. పాఠమే పాటగా, చదువే ఆటగా, గురువే విద్యార్థికి చక్కని నేస్తంలా విరాజిల్లుతున్న ఏకైక సంస్థ.. మనసును మురిపిస్తూ, ముందుబాట చూపే మార్గదర్శి ఆ కాలేజీ.. తరగతి గదులే రేపటి తరగని నిధులుగా విలసిల్లుతూ తెలంగాణ రాష్ట్రానికే మణిహారంలా తన జైత్ర యాత్రను దిగ్విజయంగా కొనసాగిస్తున్న దిగ్గజ విద్యాదసంస్థ.. ఇన్ని విలువలు కలిగిన కాలేజీ ఏదనేగా మీ సందేహం.. ప్రముఖ విద్యావేత్త, నిగర్వి, అజాతశత్రువు, చదువుల సాగులో విజ్ఞాన పూలు పూయిస్తున్న పారుపల్లి ఉషా కిరణ్ కుమార్ స్థాపించిన శ్రీ కవితా విద్యాసంస్థల్లో ఒకటైన విజయ ఇంజనీరింగ్ కాలేజి. మూడున్నర దశాబ్దాలుగా ఖమ్మం కేంద్రంగా అలుపెరగని ప్రస్థా నాన్ని కొనసాగిస్తూ ప్రతిష్టాత్మకమైన జేఎన్‌టీయూలో మొదటి, రెండు ర్యాంకులను ఒడిసి పడుతూ యావత్ తెలంగాణ, ఏపీల్లో తనదైన జైత్ర యాత్ర కొనసాగిస్తున్న శ్రీకవితా గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూటన్స్‌లో ఒకటైన విజయ ఇంజనీరింగ్ కాలేజీ ప్రస్థానంపై కెరటం న్యూస్ అందిస్తోన్న ప్రత్యేక కథనం...



1991లో ప్రముఖ విద్యావేత్త పారుపల్లి ఉషాకిరణ్ కుమార్ స్థాపించిన శ్రీ కవిత గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్‌లో ఒకటైన విజయ ఇంజనీరింగ్ కాలేజీ ప్రస్థానాన్ని ఒక సారి గమనిస్తే దేశ విదేశాల్లో ఎల్లల్లేకుండా ప్రపంచ మంతా తమ విద్యార్థులను ఉత్తమ ఉద్యోగులుగా సాంకేతిక ప్రపంచానికి సరికొత్త పరిచయం చేస్తున్నారు. విజయ ఇంజనీరింగ్ కాలేజీలో సీఎస్ఈ, సీఎస్ఈ(ఏఐఎంఎల్), సీఎస్ఈ (డీఎస్), ఈసీఈ, ఈఈఈ, ఎంబీఏ(పీజీ) లాంటి అత్యుత్తమ కోర్సులు అందిస్తూ యావత్ జేఎన్టీయూలో తిరుగులేని ర్యాంకులు సాధిస్తూ విద్యార్థుల కలల సౌధంలా తన జైత్రయాత్రను కొనసాగిస్తోంది. తరగతి గదులే రేపటి తరగని నిధులుగా పాఠాలు బోధిస్తూ అమ్మలాంటి స్వచ్ఛమైన ప్రేమను పంచుతూ, తమ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు చెక్కు చెదరని ఆటోగ్రాఫ్‌లా వెలుగొందుతోంది.

**ఒకే సారి మూడు వేల మందికి ప్లేస్ మెంట్స్‌తో రికార్డు..**

ఇటీవల 2023 ఫిబ్రవరి నెలలో విజయ ఇంజనీరింగ్ కాలేజీ జేఎన్టీయూ, వివిధ ఐటీ, సేవా, మార్కెటింగ్, తదితర దిగ్గజ కంపెనీల సౌజన్యంతో తమ కాలేజీ ప్రాంగణంలో మెగా జాబ్ మేళా నిర్వహించి ప్రభంజనం సృష్టించింది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో కనీవినీ ఎరుగని రీతిలో ఒకే సారి మూడు వేల మందికి పైగా ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, ఫార్మా, సేవా విభాగాలకు చెందిన విద్యార్థులకు ప్లేస్‌మెంట్లు కల్పించి తన సత్తా చూపిన విద్యాసంస్థగా కీర్తి గడించింది. అంతకు ముందు కూడా అనేక సందర్భాల్లో నిర్వహించిన జాబ్ మేళాల్లో వేలాది మంది తమ విద్యార్థులకు అత్యుత్తమ ప్యాకేజీలతో ఉపాధి బాటకు రాచబాట నిర్మించిన విజయ ఇంజనీరింగ్ కాలేజీకి సర్వత్రా అభినందనలు అందుతున్నాయి.



పండుగ వాతావరణంలో నిర్వహించిన జాబ్ మేళాకు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యతో పాటు పలువురు విద్యావేత్తలు, జేఎన్టీయూ ప్రొఫెసర్లు, ప్రముఖ ఐటీ కంపెనీల సీఈఓలు, తదితరులు హాజరై జాబ్ మేళాను దిగ్విజయం చేశారు. రెండు రాష్ట్రాల నలుమూలల నుండి వేలాదిగా విద్యార్థులు తరలివచ్చి తమ ప్రతిభకు తగిన ఉపాధిని ఎంచుకున్నారు.

**సరికొత్త ఆవిష్కరణకు శ్రీకారం ఇక్కడే..**

విజయ ఇంజనీరింగ్ కాలేజీ తన ప్రస్థానంలో ఇప్పటికే తమ విద్యార్థులు అనేక రకాల సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టి తమ కాలేజీ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పారు. అత్యుత్తమ ఫ్యాకల్టీ, ప్రిన్సిపాల్, కన్న బిడ్డల్లా చూసుకునే మేనేజ్‌మెంట్ విజ్ఞానాన్ని సానబెట్టే అధ్యాపకులు ఇలా అన్ని విధాలుగా విద్యార్థుల్లోని దాగున్న సృజనాత్మకతను సానబెట్టే నిపుణుల పర్యవేక్షణలో విజయ



కాలేజీ జేఎన్టీయూహెచ్‌లో ర్యాంకుల పంట పండిస్తోంది. ప్రపంచంలోని ఎన్నో దేశాల్లో తమ విద్యార్థులను వివిధ దిగ్గజ కంపెనీలలో ఉద్యోగులుగా నియమిస్తున్న సంస్థ కూడా ఇదే కావడం గమనార్హం. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యావ్యవస్థ వ్యాపారంలా మారిపోయిన పరిస్థితుల్లో ఒక పవిత్రమైన లక్ష్యంతో అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నారు.

తెలంగాణకు గర్వకారణం విజయ ఇంజనీరింగ్ కాలేజీ..మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, రాష్ట్ర మంత్రి

మెగాజాబ్ మేళాను తను స్వయంగా ప్రారంభించిన అనంతరం మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ ఖమ్మం గడ్డపై నెలకొల్పిన ఒక విద్యాసంస్థ ఒకే సారి మూడు వేల మందికి ఉపాధి కల్పించే వేదికను తయారు చెయ్యడం గొప్ప విషయమని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రశంసించారు. ఒకే వేదికపై ఇంత మంది ఇంజీనీరింగ్, ఫార్మసీ, సేవా, మేనేజ్‌మెంట్ రంగాలకు చెందిన విద్యార్థులు తమ ఉపాధిని పొందటం ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గర్వకారణమన్నారు. రాబోవువ రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్‌కుమార్, వైస్ చైర్మన్ విజయలక్ష్మిని అభినందించారు.

## విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు చిరునామ ఇక్కడే

### పారుపల్లి ఉషాకిరణ్‌కుమార్, చైర్మన్, శ్రీకవిత గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్



వ్యాపారం వలలో చదువు చేపలా విలవిల్లాడ కూడదని భావించే విద్యాసంస్థ శ్రీకవిత గ్రూఫ్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్. కాసులకు విజ్ఞానం బలి కాకూడని తలంచే పవిత్రమైన ఆశయంతో 1991లో విద్యాసంస్థలను ప్రారంభించాం. ఇప్పటికే ఎన్నో మైలు రాళ్లను అధిగమించాం. విద్యార్థుల తల్లిదండ్రుల ఆకాంక్షల మేరకు విద్యార్థుల్లోని ప్రతిభకు సానబెట్టి.. ప్రపంచ అవనికపై విజ్ఞాన కాంతులు విరజిమ్ముతున్న కాంతి పుంజంలా మరిన్ని విజయాలు సాధించేందుకు కృషిచేస్తాం. మెగా జాబ్ మేళాను విజయవంతం చేసిన అందరికీ మంత్రి అజయ్ గారికి, ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర గారికి, నామ గారికి, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గారికి, జేఎన్టీయూహెచ్ ప్రొఫెసర్ డా.సతీష్ గారికి, వివిధ కంపెనీల ప్రతినిధులకు ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు.



## అత్యుత్తమ పౌరులను రూపొందించే కర్మాగారం

### విజయలక్ష్మి, వైస్ చైర్మన్, విజయ ఇంజనీరింగ్ కాలేజీ

విద్యార్థులను రేపటి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సింది తరగతి గదులే. ఆలాంటి తరగతి గదులు రేపటి తరగని నిధులుగా విలసిల్లుతూ తెలంగాణ రాష్ట్రానికే మణిహారంలా విజయ ఇంజనీరింగ్ కాలేజీ తన జైత్ర యాత్రను దిగ్విజయంగా కొనసాగిస్తోంది. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి, వారి బంగారు భవిష్యత్తుకు వేదికగా కాలేజీ కృషిచేస్తోంది. ఇటీవల జరిగిన మెగా జాబ్ మేళాకు అపూర్వమైన స్పందన లభించింది. వేలాదిగా విద్యార్థులు తరలిరావడం, వారి నైపుణ్యానికి తగ్గట్టుగా ప్లేస్‌మెంట్ సాధించి గర్వంగా ఇండ్లకు వెళ్లడం ఆనందం కలిగిస్తుంది. రాబోవు రోజుల్లో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించి ఉపాధి కల్పిస్తాం.

## మరిన్ని విజయాలు సాధించాలి.. ఎంపీ వద్దిరాజురవిచంద్ర



శ్రీ కవిత గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్‌లో విజయ ఇంజనీరింగ్ కాలేజీ ఒక ఆణిముత్యం లాంటిది. ఇప్పటికే వేలాది మందికి అత్యుత్తమ ఉపాధి బాటలు పరిచిన విజయ ఇంజనీరింగ్ కాలేజీ, మెగా జాబ్ మేళాను నిర్వహించి జేఎన్టీయూహెచ్ సౌజన్యంతో వేలాది మందికి ఉపాధి కల్పించారు. రాబోవు కాలంలో మరింత మందికి బంగారు భవిష్యత్తును కలిగించాలని కోరుకుంటున్నానని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి మణిహారంలా విరాజిల్లాలని, ప్రముఖ విద్యావేత్త పారుపల్లి ఉషాకిరణ్‌కుమార్ విద్యను పంచుతూ వెలుగులు వెదజల్లాలని ఎంపీ వద్దిరాజు కోరారు.